నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023
SIDDIPET




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

# అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

## జహీరాబాద్ ఎట్లుండె.. ఎట్ల అభివృద్ధి చేసినం

- కోట్లాది రూపాయలతో ప్రగతి పనులు
- అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తాం
- గృహలక్ష్మి కింద ఆర్థికసాయం చేస్తాం
- నియోజకవర్గంలో విద్య, వైద్యం, రోడ్లను ఎంతో అభివృద్ధి చేశాం
- పోడు పట్టాలిచ్చాం.. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాం
- ఈ ప్రాంతానికి కాళేశ్వరం నీళ్లు తెస్తున్నాం..
- మన దగ్గర సంక్షేమ పాలన.. పక్కన కర్ణాటకలో పథకాలే లేవు..
- కాంగ్రెస్,బీజేపీ మాటలు నమ్మితే ఆగమైతం..
- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు లోకల్.. ఆయనను ఆశీర్వదించండి
- జహీరాబాద్ బహిరంగ సభలో మంత్రి హరీశ్‌రావు
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమిపూజ చేసిన మంత్రి

మధ్య పేజీల్లో..

**అభివృద్ధి చేశాం.. మరోసారి ఆశీర్వదించాలని** ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం జహీరాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. జహీరాబాద్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తున్నామని, జాగ ఉన్నవారికి గృహలక్ష్మి కింద ప్రభుత్వ ఆర్థికసాయం అందజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ హయాంలో జహీరాబాద్ ఎట్లుండె... ఇప్పుడు ఎట్లుందో ఒక్కసారి ఆలోచించాలని ప్రజలను కోరారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం, రోడ్లకు ఎంతో ప్రాధాన్యమించామని చెప్పారు. ఈ ప్రాంతానికి త్వరలో కాళేశ్వరం నీళ్లు తీసుకొస్తామన్నారు. గిరిజనులకు పోడు పట్టాలివ్వడంతో పాటు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. కాంగ్రెస్,బీజేపీ మాటలు నమ్మి ఆగం కావొద్దన్నారు. కాంగ్రెస్ సెక్యులర్ పేరుతో ముస్లిం ఓట్లు వేసుకుని అభివృద్ధిని విస్మరించిందన్నారు. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పాలనను పక్కనున్న కర్ణాటకలో కాంగ్రెస్ ఎందుకు అమలు చేయడం లేదన్నారు. స్థానిక నాయకుడైన ఎమ్మెల్యే మాణిక్‌రావును మరోసారి ఆశీర్వదించి, మరింత అభివృద్ధి చేసుకోవాలని ప్రజలను కోరారు. *– జహీరాబాద్, అక్టోబర్ 7*





పోలీస్ ఉద్యోగం పొందిన అభ్యర్థులను సిద్దిపేటలోని పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో సన్మానిస్తున్న మంత్రి హరీశ్‌రావు, సీపీ శ్వేత

# కష్టపడితేనే విజయం

## ఒక్క అడుగుతోనే ప్రయాణం మొదలవుతుంది

8

- ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు
- ఉద్యోగాలు సాధించిన వారు మరో ఇద్దరికి చేయూతనివ్వాలి
- పోటీపరీక్షలు పారదర్శకంగా నిర్వహిస్తున్నాం..
- దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దు
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- సిద్దిపేటలో ఉచిత శిక్షణ ద్వారా ఎంపికైన పోలీస్,ఎస్సై అభ్యర్థుల అభినందన సభ

**కష్టపడితే విజయం తథ్యమని** ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఉచిత పోలీస్ శిక్షణ ద్వారా ఎంపికైన 99 మంది కానిస్టేబుళ్లు, ఒక ఎస్సైకు సిద్దిపేటలోని పోలీస్ కన్వెన్షన్‌హాల్‌లో శుక్రవారం రాత్రి అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీ శ్వేతతో పాటు మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసంతో చదివితే ఉద్యోగం వస్తుందని వీరంతా నిరూపించారన్నారు. ఉద్యోగం వచ్చిన ప్రతి ఒక్కరూ మరో ఇద్దరికి సహాయపడినప్పుడే జన్మకు సార్థకత లభిస్తుందని సూచించారు. ఉద్యోగాలు సాధించిన వారిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం పోటీ పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తున్నదని, దుష్ప్రచారాన్ని నమ్మవద్దని యువతకు పిలుపునిచ్చారు. *- సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 7*



జగదేవ్‌పూర్ మండలంలోని మునిగడపలో లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి

8

# సాఫీ ప్రయాణం

## రూ.5.60 కోట్లతో నిర్మించిన హైలెవల్ వంతెన ప్రారంభం

- మంత్రి హరీశ్‌రావు సహకారంతో అభివృద్ధి పరుగులు
- జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ
- చిన్నకోడూరు మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

రామునిపట్ల–గోనెపల్లి వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి



**హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో** ఇక ప్రయాణం సాఫీగా కొనసాగనున్నదని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరు మండలంలో శనివారం పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గోనెపల్లి-ఇబ్రహీంనగర్ వాగుపై హైలెవల్ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో ప్రజలు, రైతుల ఇబ్బందులు తొలిగినట్లే అన్నారు. వర్షాకాలంలో వరద ఉధృతితో రామునిపట్ల-గోనెపల్లివాగుపై ఇరుగు పొరుగు గ్రామాల ప్రజల రాకపోకలు సాగేవికావన్నారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని, రింగురోడ్డు పనులు చివరి దశకు చేరుకున్నట్లు చెప్పారు. *- చిన్నకోడూరు, అక్టోబర్ 7*

7

# సొంతింటి కల సాకారం

## అభివృద్ధి, సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

- క్రీడలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోత్సాహం
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి
- జగదేవ్‌పూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలు అందజేత